:: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 17.03.2021 ::

**01.** పల్లవి : అదె చూడరయ్య పెద్ద హనుమంతుని ।
గుదిగొని దేవతలు కొనియాడేరయ్యా ॥ ॥ అదె ॥

**02.** చరణం : ఉదయాస్త శైలములు ఒక జంగగా చాచె ।
అదివో ధృవమండల మందె శిరసు ।
చదివె సూర్యుని వెంట సారె మొగము ద్రిప్పుచు ।
ఎదుట ఈతని మహిమ యేమని చెప్పేమయ్యా ॥ ॥ అదె ॥

**03.** చరణం : దండిగా బ్రహ్మాండము దాక తోకమీదికెత్తె ।
మెండగు దిక్కుల నిండా మేను వెంచెను ।
గుండు గూడ రాకాసుల కొట్టగ చేతులు చాచె ।
అండ ఈతని ప్రతాప మరుదరుదయ్యా ॥ ॥ అదె ॥

**04.** చరణం : దిక్కులు పిక్కటిల్లగ దేహరోమములు పెంచె ।
పక్కన లోకములకు ప్రాణమై నిల్చె ।
ఇక్కడ శ్రీ వేంకటేశు హితవరి బంటాయ ।
మిక్కిలి ఈతని లావు మేలు మేలయ్యా ॥ ॥ అదె ॥

- - -